# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ

శనివారం | 7 | అక్టోబర్ | 2023 | పేజీలు : 9




## భవిష్యత్ తరాల బాగుకే పథకాలు

- ముఖ్యమంత్రి అల్పాహార పథకం అద్భుతం
- పేదోడికి ఆర్థికభారం తొలగించాలన్నదే సీఎం సంకల్పం
- పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్

2 లో



### అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలతో

# మంత్రి గంగుల బిజీ బిజీ

**నగరంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి**

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 6 (మనం న్యూస్): నగర పాలక సంస్థ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించే కార్యక్రమాల్లో మంత్రి గంగుల కమలాకర్ శుక్రవారం బిజీ బిజీగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నగరంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించనున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన భూమి చేసి ప్రారంభించారు. మొదట 25 డివిజన్ కిసాన్ నగర్ చేరుకున్న మంత్రి, స్థానిక కార్పొరేటర్ ఎడ్ల సరిత అశోక్ తో కలిసి అరుంధతి నగర్ ఎల్లమ్మ టెంపుల్ సమీపంలో కోటి 25 లక్షల సాధారణ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గృహ లక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. అక్కడి నుండి లక్ష్మీ గణపతి కాలనీ రోడ్ నెంబర్ 1 వద్ద సిఎం హామి నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. అనంతరం



26వ డివిజన్ కు చేరుకున్న మంత్రి గంగుల, స్థానిక కార్పొరేటర్ నక్క పద్మ క్రిష్ణతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత 24 డివిజన్ శివాజీ నగర్ పాల డెయిరీ సమీపంలో... స్థానిక కార్పొరేటర్ కుర్ర తిరుపతితో అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. అక్కడ నుండి 23వ డివిజన్ సుభాష్ నగర్ చేరుకున్న మంత్రి... స్థానిక కార్పొరేటర్ ఆర్ష కిరణ్మయి మల్లేశంతో కలిసి హెల్త్ సెంటర్ సమీపంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత... 33వ డివిజన్ భగత్ నగర్ చేరుకున్న మంత్రి గంగుల, మేయర్ సునీల్ రావుతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో సుమారు 7 కోట్లతో చేపట్టిన మౌళిక వసతులను ప్రారంభించారు. అనంతరం అదే డివిజన్ లో చైతన్య యూత్ క్లబ్ ను ప్రారంభించారు.

## సింగరేణిలో నామినేషన్‌ల పర్వం షురూ

**- మొదటి రోజు నామినేషన్ దాఖలు చేసిన మేజర్ సంఘాలు**



మంచిర్యాల, అక్టోబర్ 6 (మనం న్యూస్ ): సింగరేణి లో జరగబోయే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో పోటీ చేయడానికి మేజర్ సంఘాలు శుక్రవారం హైదరాబాద్ డిప్యూటీ సెంట్రల్ లేబర్ కమిషనర్ లోని కార్యాలయం కు క్యూ కట్టాయి. మొదటి రోజు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ.),సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏ బి కే ఎం ఎస్–బి ఎం ఎస్ ), సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ.ఎన్.టి.యు.సి ), సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ), సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ( టి.ఎన్.టి.యు.సి ),సింగరేణి మైనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్), తెలంగాణా ఉద్యోగుల సంఘం లు రీజనల్ లేబర్ కమిషనర్ అసిస్టెంట్ ఎలక్షన్ రిటైనింగ్ ఆఫీసర్ కి అజయ్ సాహూకు వారి నామినేషన్‌లు సమర్పించాయి. ఇక సింగరేణి ఓపెన్ కాస్ట్ ఆల్ ఈ.పి.ఆపరేటర్స్ అసోసియేషన్ తాము పోటీ చేయబోవడం లేదని ప్రకటించింది. కాబట్టి ఎన్నికలు తప్పకుండా జరుగుతాయని, సింగరేణిలో ఎన్నికలు వాయిదా పడతాయని చెప్పే సంఘాలను నమ్మవద్దని , ఇదే

మిగతా 2లో..


మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

**అతి త్వరలో**

కరీంనగర్ ఎడిషన్ కేంద్రంగా వెలువడనున్న

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

**కావలసిన ప్రాంతాలు :**

**కరీంనగర్ జిల్లా :** కరీంనగర్ టౌన్ & ఎడ్యుకేషన్, సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి, టౌన్, రూరల్, రామడుగు

**పెద్దపల్లి :** పెద్దపల్లి ఆర్.సి, టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, గోదావరిఖని టౌన్, జ్యోతినగర్, రామగుండం, 8 ఇన్ క్లైయిన్ కాలని, కమాన్‌పూర్

**రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల టౌన్, తంగళ్ళపల్లి, వేములవాడ (ఆర్.సి), రుద్రంగి, చందుర్తి, వేములవాడ టౌన్ & రూరల్, కోనారావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, బోయినిపల్లి.

**జగిత్యాల :** జగిత్యాల టౌన్ & క్రైమ్, మేడిపెల్లి, కోరుట్ల రూరల్, ఇబ్రహీంపట్నం, గొల్లపల్లి, సారంగాపూర్, మల్యాల, కొడిమ్యాల, ఎండపల్లి

**నిజామాబాద్ :** నిజామాబాద్ క్రైం, టౌన్, రూరల్, బాల్కొండ, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, నవీపేట్, వేల్పూర్, ఆర్మూర్ టౌన్, రూరల్, మాక్లూర్, నందిపేట్.

**ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి** జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్‌తో పాటు మండల విలేఖరులు కావలెను.

- Friends Digitals, KNR - 7989030554

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
కె. తిరుపతి రెడ్డి, మేనేజర్, బ్యూరో ఇంచార్జి
సెల్ : 83339 98076

# మత్స్యకారుల అభ్యున్నతే సర్కారు లక్ష్యం

## - చేపల పెంపకంపై శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు కృషి

## - పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్



మంథని,అక్టోబర్ 06 మనం న్యూస్ : మంథని పట్టణంలో మత్స్యకారులకు శుక్రవారం చేపపిల్లలను పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్, మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మత్స్యకారుల అభ్యున్నతే బిఆర్ఎస్ ప్రభుత్వం,లక్ష్యమని అన్నారు. ముదిరాజ్,బెస్త,బోయి సామాజికవర్గాలు ఆర్థికాభివృద్ధి సాధించుకునే దిశగా గత ఏడు సంవత్సరా లుగా ప్రభుత్వం చేపపిల్లల పంపిణీ చేస్తోందన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి అనేక విధాలుగా సహకారం అందిస్తున్న ప్రభుత్వం ప్రాజెక్టులు ,చెరువుల్లో చేపలు పెంచి మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని ఆయన తెలిపారు.చేపల పెంపకం ద్వారా మత్స్యకారులకు జీవనోపాధి లభిస్తుందన్నారు. చేపలు పట్టడం,పెంచడం లాంటి ఆధునిక పద్ధతులపై మత్స్యకారులకు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. గోదావ రినది తీర ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయడంతో ఈ ప్రాంత ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించుకునేలా ప్రభుత్వం,గొప్పగా ఆలోచనలు చేస్తుందని అన్నారు. ఈ ప్రాంతాన్ని తూర్పు పశ్చిమ గోదావరి తరహాలో అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. 14 గ్రామాల్లోని మత్స్యకారులకు 9.63లక్షల చేపపిల్లలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. చేపల ఉత్పత్తి పెరగాలని,అదేస్థాయిలో ఎగుమతులు పెరగాలని ఆయన ఆకాంక్షించారు. చేప పిల్లల పంపిణీలో ఆలస్యం జరుగుతుందని మత్స్యకా రులు తన దృష్టికి తీసుకువచ్చారని,ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నెల రెండు,నెలల ముందు పంపిణీ జరిగేలా చూస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం,సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఆమె అన్నారు. పట్టణంలోని చెరువులకు పూర్తిస్థాయిలో చేపపిల్లలను అందించడం జరుగుతుందని,జిల్లా పరిషత్ చైర్మన్ సహకారంతో సకాలంలో చేపపిల్లల పంపిణీ జరిగేలా చూస్తామన్నారు. మార్కెట్‌లోని చేపల విక్రయ భవనపై అంతస్తు నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు టిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తోంది

## - జీవో 58 ద్వారా నిరుపేదలకు భరోసా

## - 61 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




సుల్తానాబాద్,అక్టోబర్ 06 మనం న్యూస్ : పేద ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలిచి జీవో 58 ద్వారా ఉచిత పట్టాల పంపిణీ చేపడుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వం 58 జీయో కింద 61 మంది లబ్ధిదారులకు ఉచిత ఇంటి పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నిత్యం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. దళిత బంధు బీసీ బంధు మైనార్టీ బంధుల ద్వారా అన్ని వర్గాలను ఆదుకుంటూ ముందుకు పోతున్నారని ప్రభుత్వ స్థలాలలో గృహాలు నిర్మించుకున్న నిరు పేదలకు పట్టాలను అందించే బృహత్ కార్యక్రమాన్ని చేపడుతూ పాలన సాగిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి ప్రతి గ్రామానికి మౌళిక సదుపాయాలను కల్పిస్తూ రహదారుల నిర్మాణాన్ని చేపడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలే కాకుండా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ ప్రతి నిరుపేద ఆనందంగా జీవించేలా పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు పట్టా కాగితాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, ఆర్డీవోమధుమోహన్, ఎమ్మార్వో మధుసూదర్‌రెడ్డి,మున్సిపల్ కమిషనర్ టి.మల్లికార్జున్,మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్,కౌన్సిలర్లు మమత సంపత్,పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి,కూకట్ల గోపి,చింతల సునీతరాజు,గొట్టం లక్ష్మీ మల్లయ్య, అనుమల అరుణ బాబురావు,రేవెల్లి తిరుపతి,గుర్రాల శ్రీనివాస్,పార్టీ మండల అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్‌రావు,తిప్పారపు దయాకర్‌తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల బాగుకే పథకాలు

మంథని,అక్టోబర్ 06,మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి ఆయన అల్పాహారం చేశారు. అనంతరం ఏర్పాటు చేసి న సమావే శంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుంద న్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకం ఎంతో అద్భుతమైంద న్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో చదువుకునే చిన్నారుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అల్పాహార పథకం అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ప్రజలకు అన్ని వసతులు కల్పించే వాళ్లే నిజమైన ప్రజాప్రతినిధులని ఆయన అన్నారు. పేదోడికి ఆర్థిక భారం తగ్గించాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్య వైద్యంపై ఆలోచన చేస్తున్నారని ఇప్పటికే మన ఊరు మన బడి పథకంలో అనేక పాఠశాలల్లో వసతులు కల్పించడం జరిగింద న్నారు. అదే విధంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రజాసంక్షేమంతో పాటు భవిష్యత్ తరాల గురించి ఆలోచన చేసే గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన కొనియాడారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పెరటి కూరగాయాల విత్తనాలను పాఠశాల ఉపా ధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో నామినేషన్‌ల పర్వం షురూ...



మొదటి పేజీ తరువాయి..

స్ఫూర్తితో కార్మికులు యజమాన్యం పంచన చేరుతున్న సంఘాల తీరును గమనించాలని ఈ సందర్భంగా కోరాయి. రాను రానంటూనే చిన్నదో రాములోరి గుడి కాచ్చే చిన్నదో... అనే ఒక సినిమా పాట మాదిరిగా ఎన్నికల్లో పోటీ చేయమన్న సంఘాలు మొదటి రోజునే నామినేషన్లు దాఖలు చేయడం విశేషం.కొన్ని సంఘాలు పోటీకి నై అని బాహాటంగా ప్రకటించకున్నా కొన్ని సంఘాలు దోబూచులాడాయి, అసెంబ్లీ ఎన్నికల తర్వాత మాత్రమే ఎన్నికలు నిర్వహించాలని ఆర్.ఎల్.సి.కి లేఖలు రాసాయి. ఎన్నికలు జరగాలని,జరగొద్దు అని సంఘాలు ఒకరిపై ఒకరు సవాళ్లు,ప్రతి సవాళ్లు విసురుకున్నాయి. కానీ శుక్రవారం సీన్ మారిపోయింది. ఎన్నికలలో పోటీ చేయడానికి సంఘా లు నామినేషన్ లు దాఖలు చేయడంతో ఎన్నికలు సింగరేణిలో జరగడం అనివార్యం అని తేలిపోయింది. అయితే సింగరేణి యాజమాన్యం సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికలపై స్టే ఇవ్వాలని హై కోర్ట్ ఫుల్ బెంచ్ ను ఆశ్రయించడం, ధర్మాసనం ఈ కేసును ఈ నెల 11 వరకు వాయిదా వేసిన సంగతి తెలిసిందే.మరి ఆ రోజు ధర్మాసనం ఇచ్చే తీర్పు ఎలా ఉంటుందో అని ప్రతి ఒక్కరు ఆసక్తి కనబరుస్తున్నారు.

# కళాశాల విద్యుద్ధీకరణకు అధ్యాపకులు విరాళం

## అభినందలు తెలిపిన ప్రిన్సిపల్



మంథని,అక్టోబర్ 06 మనం న్యూస్ : మంథని పట్టణములోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురలో నూతనంగా రెగ్యులర్ అయిన అధ్యాపకుల ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల భవనంలో ఎలాక్ట్రిఫికేషన్ మరమ్మతుల కోసం సుమారు 45 వేలు రూ.విలువ చేసే ఫ్యాన్లు,బల్బులు,ఎలక్రిక్ వైరింగ్,స్విచ్ బోర్డులు,పైపులు ఇతర సామగ్రి కోసం అధ్యాపకులు ప్రిన్సిపల్ ఉషకు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఉష మాట్లాడుతూ విద్యార్థుల అవసరం నిమిత్తం మేరకు ఎలాక్ట్రిఫికేషన్ సామగ్రిని అందజేయడం ఎంతో సంతోషకరమని కళాశాలకు అధ్యాపకులు చేసిన సహాయం విద్యార్థులకు మరేంతో తోడ్పా టును అందిస్తుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు ప్రిన్సిపల్ ఉష అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జ్యోతి, రాజ్‌కుమార్ ,రాఘవేంద్రచారి ,శ్రీనివాస్ ,పాషా, రాయలింగు,మయూరి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్‌లో ఘనంగా బొడ్డెమ్మ పండుగ

సుల్తానాబాద్,అక్టోబర్ 06,మనం న్యూస్ : బొడ్డెమ్మ..బొడ్డెమ్మ కోల్ బిడ్డాలెండరో కోల్.. అంటూ బొడ్డెమ్మ పాటలు గాంధీనగర్‌లో మార్మోగాయి.సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి లోగల గాంధీనగర్ 10 వ వార్డు కౌన్సిలర్ అనుమాల అరుణ బాపురావు ఆధ్వర్యంలో శుక్ర వారం బొడ్డెమ్మ పండగను ఘనంగా జరిపారు. చిన్న బతుకమ్మ పండుగకు ముందే బొడ్డెమ్మ వేడుకలు మొదలవుతాయి. పీటపై మట్టితో చేసిన బొడ్డెమ్మను పెట్టి..పూలతో అలంకరించి, ఎర్రమట్టి(జాజు)తో చుట్టు అలికి.. ఆడపడుచులు బొడ్డెమ్మ పాటలు పాడారు. ఈ వేడుకల్లో మహిళలు,యువతులు,చిన్నపిల్లలు పాల్గొన్నారు.



## గడప గడపకు కాంగ్రెస్ పథకాలు



రామకృష్ణాపూర్, అక్టోబర్ 6 (మనం న్యూస్): చెన్నూర్ నియోజకవర్గ అభ్యర్థి, పిసిసి సభ్యులు నూకల రమేష్, పిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 108వ రోజు గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు అధ్యక్షతన శేషిపెల్లి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ 6 గ్యారంటీ కార్డుల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూకల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసే 6 గ్యారెంటీ కార్డుల వల్ల ప్రతి మహిళకి 2500 రూపాయలు, 500రూపాయలకు వంట గ్యాస్, రైతులకు,ప్రజలకు ఉపయోగపడే ఎన్నో పథకాలు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందే రాంచందర్,జిల్లా నాయకులు సిద్ధం జనార్దన్,మంతు రవి,యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొకనపెల్లి రామకృష్ణ, నయీమ్, మైనారిటీ అధ్యక్షుడు లాడెన్, కాంగ్రెస్ నాయకులు నవీన్,మేడి భూమేష్,రాజేష్,రామ్ సాయి,అనిరుద్, అనిల్,సంపత్, లక్ష్మి,సరళ, సోనా, ప్రమీల, రాజమ్మ,చింతం లక్ష్మి,సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ రెవెళ్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ



రామకృష్ణాపూర్, అక్టోబర్ 6 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు దసరా కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరలను, యువకులకు అందిస్తున్న కేసిఆర్ క్రీడ సామగ్రిని శుక్రవారం ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసన సభ సభ్యులు బాల్క సుమన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పట్టణ ఇంఛార్జి గాండ్ల సమ్మయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చర్లపల్లిలో బిఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల బాహాబాహి

### ఎన్నికలకు ముందే వేడెక్కిన రాజకీయం



వెల్గటూర్, అక్టోబర్ 6 (మనం న్యూస్): ఎండపల్లి మండలంలోని చర్లపల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం అధికార పార్టీ నాయకుల మధ్య ఉద్రిక్తత కు దారితీసింది.శుక్రవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రచారం నిర్వహించి వెళ్లిన ఆనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ తో కలిసి ప్రచారం నిర్వహిస్తున్నారు. అటు బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పార్టీ చేరికల కార్యక్రమానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై వెళ్ళిన తరుణంలో ఇరు పక్షాల నేతలు రాజారాంపల్లి జగిత్యాల రోడ్ పై ఎదురెదురుగా తారస పడడం తో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. కార్యకర్తల మధ్య తోపులాట జరిగి రసాభాస గా మారింది.ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ముందస్తు గా చేసుకున్న తమ కార్యక్రమానికి విఘాతం కలిగించే విధంగా పార్టీ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు.ఏది ఏమైనా ఎన్నికల షెడ్యూల్ రాకముందే పార్టీ శ్రేణులు బాహాబాహికి తలపడడం తో రాబోయే ఎన్నికలు మరింత రసవత్తరం గా మారడం ఖాయమని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## శిలాఫలకాల ప్రారంభంపై హరీష్‌రావుకున్న శ్రద్ధ..

# ప్రజల ప్రాణాలపై లేదు

### ప్రజలు విష జ్వరాలతో అల్లాడుతుంటే పట్టించుకోరా..?

### మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతి



మెట్‌పల్లి, అక్టోబర్ 6 (మనం న్యూస్): మంత్రి హరీష్ రావుకు శిలాఫలకాలపై ఉన్న అత్యుత్సాహం ప్రజల ప్రాణాలపై లేదని, విష జ్వరాలతో ప్రజలు అల్లాడిపోతుంటే వాటిని అరికట్టే దిశగా చర్యలు చేపట్టడం లేదని మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి జ్యోతక్క ధ్వజమెత్తారు. శుక్రవారం మెట్ పల్లి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలన లో ప్రజలకు కనీస వైద్యం అందడం లేదన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి వైద్య సౌకర్యాలను కల్పిస్తున్నామని ప్రకటిస్తోన్న సిఎం, మంత్రులు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు విషజ్వరాలతో బాధపడుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సీఎం కేసిఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత మంత్రి హరీష్ రావులు జగిత్యాల జిల్లాలో పర్యటించిన ప్రతిసారి ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం పరిపాటిగా మారిపోయిందని వారికి ఎందుకింత భయం అని ప్రశ్నించారు. ఎలాంటి సమాచారం లేకుండా ఈరోజు ఉదయం 6 గంటలకు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ తో పాటు స్థానిక పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు చేసి తమ స్వేచ్ఛ హక్కులకు భంగం కలిగించారని, ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో ఎప్పుడో పూర్తి కావాల్సిన కోరుట్ల వంద పడకల ఆసుపత్రి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆగమేగాల మీద ప్రారంభించాల్సిన ఔచిత్యమే మిటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ పాలన ఆసాంతం అవినీతిమయమైందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు దళిత బంధు, రైతుబంధు, బీసీ బంధు మొదలుకొని నేటి గృహలక్ష్మి, రైతు రుణమాఫీ వరకు అంతా మోసమేనని విమర్శించారు. కరోనా కష్ట కాలంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి, కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించిన అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిశీలించి న్యాయం చేయాల్సిన ప్రభుత్వం.. వారిని కరివేపాకుల వాడుకొని, నేడు వారి బతుకులను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చెందారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలతో మైండ్ బ్లాక్ ఐన కేసీఆర్ ప్రభుత్వానికి ఇక ఏ హామీలు ఇచ్చినా బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మేస్థితిలో లేరనే భయంలో ఉన్నారని జ్యోతక్క వ్యాఖ్యానించారు. ప్రజలు అనారోగ్యం బారిన పడి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళితే అక్కడ సరైన సిబ్బంది లేక ప్రైవేట్ హాస్పిటళ్లు కిక్కిరిసిపోతున్నాయని ధ్వజమెత్తారు. అధికారులను అప్రమత్తం చేసి ఆదేశాలు ఇవ్వాల్సిన ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రారంభోత్సవాల పేరిట ప్రచార యాత్ర చేయడం దురదృష్టకరమని అన్నారు. పారిశుధ్య సిబ్బందిని అప్రమత్తం చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహించారని, దానికి తోడు గ్రామ పంచాయతీల్లో సైతం సరిపడా కార్మికులు లేక గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని ఫలితంగానే విష జ్వరాల కేసులు పెరుగుతున్నాయని జ్వరము, దగ్గు, జలుబు, నొప్పులతో బాధపడుతూ నిత్యం 100 నుంచి 200 మంది ప్రజలు ఔట్ పేషెంట్ గా చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించి విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది ఎలుముల రాంబాబు, సంగు గంగాధర్, తాండ్ర నరసయ్య, రావుల గణేష్, ధోనోజి వెంకటేష్, రాజేష్, సంతోష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్ల రాస్తారోకో

సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 6 (మనం న్యూస్): తమ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నిరసిస్తూ పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం కక్ష పూరిత ధోరణి అవలంభిస్తోందన్నారు. ఇప్పటికైనా ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం రమణ, సిపిఎం జిల్లా నాయకులు సూరం పద్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్, నాయకులు గోవిందు లక్ష్మణ్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి జయశీల, గౌరవాధ్యక్షురాలు భారతి, కోశాధికారి కస్తూరి, గాయత్రి, లత, చందన, లక్ష్మి, లావణ్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన సింగరేణి మైనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్



మంచిర్యాల, అక్టోబర్ 6 (మనం న్యూస్ ): సింగరేణి లో జరగబోయే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో పోటీ చేసేందుకు సింగరేణి మైనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నామినేషన్ దాఖలు చేసింది. శుక్రవారం హైదరాబాద్ డిప్యూటీ సెంట్రల్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో అసిస్టెంట్ ఎలక్షన్ రిటైనింగ్ ఆఫీసర్ కు హెచ్ఎంఎస్ తరుపున రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆర్.ఎల్.సి. అజయ్ కుమార్ సాహాకు నామినేషన్ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆర్ జీవన్, ఉపాధ్యక్షులు తోటవేణు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి



ఎలిగేడు,అక్టోబర్ 06,మనం న్యూస్ : పొట్ట కూటికోసం కాంట్రాక్టర్ వద్ద సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న పెద్దపల్లిలోని ఉదయనగర్‌కు చెందిన ఈర్ల అనిల్ 35 శుక్రవారం మృతి చెందాడు.గ్రామస్థులు కథనం ప్రకారం మృతుడు పెద్దపల్లి నుండి లోకపేట డబల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా విధులు నిర్వహిస్తున్న సమయంలో బ్లేడ్ బండితో మట్టిని చదును చేసే డ్రైవర్ నిర్లక్ష్యంతో బండిని రివర్స్ తీసుకురావడంతో ఈర్ల అనిల్ పై నుండి పోవడంతో మృతి చెందినట్లు తెలిపారు. జూలపల్లి పోలీసులకు సమాచారం తెలవగానే సంఘటన స్థలానికి చేరుకుని శవాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సమస్యలు పరిష్కరించాలని ఆశా కార్యకర్తల రాస్తారోకో



మెట్‌పల్లి, అక్టోబర్ 6 (మనం న్యూస్) : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా కార్యకర్తలు చేస్తున్న 12వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ పార్క్ నుండి పాత బస్టాండ్ శాస్త్రీ విగ్రహం ర్యాలీ నిర్వహించిన ఆశాలు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషికాలను 18వేల రూపాయలకు పెంచి, ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని, పీఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, సంక్షేమ పథకాలన్నింటినీ వర్తింపచేయాలని, ఏఎన్ఎం, జిఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మండలంలోని జగ్గసాగర్, ఇబ్రహీంపట్నం మండలాల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మంచిర్యాల టికెట్ బిసిలకు కేటాయించాలని నిరసన



మంచిర్యాల, అక్టోబర్ 6 (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో మంచిర్యాల స్థానం నుంచి పోటీ చేసే అవకాశం బిసిలకు కల్పించాలని కోరుతూ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఉదారి చంద్రమోహన్ ఆధ్వర్యంలో స్థానిక ఐబీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ చారి, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ , మోహన్ కృష్ణ , శేఖర్ , రాజేష్ , వంశీ , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ దేవాలయ భూమి పూజకు తరలిరావాలి

### యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు రాజయ్య



తిమ్మాపూర్, అక్టోబర్ 6 (మనం న్యూస్)ః కరీంనగర్‌లో శనివారం నిర్వహించనున్న ఇస్కాన్ దేవాలయ భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు దుండ్రా రాజయ్య యాదవ్ పిలుపు నిచ్చారు. మధ్యాహ్నం గీతా భవన్ నుండి ఉజ్వల పార్క్ వరకు సాగే శోభ యాత్రలో హిందూ భక్తులు, యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పట్టణ యాదవ్ సొసైటీ అధ్యక్షులు సందబోయిన ప్రసాద్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి తమ్మరవేణి నరసయ్య, నగర అధ్యక్షులు గాలి రవి యాదవ్, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు ఆనంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సుమన్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

### నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రాజారమేష్

మందమర్రి, అక్టోబర్ 6 (మనం న్యూస్)ః స్థానికేతరుడైన బాల్క సుమన్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజా రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన ఆరుగ్యారంటీ పథకాల ప్రచార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో, ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కేసీఆర్ అమలుకు సాధ్యం కాని అనేక హామీలు ఇచ్చి ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పి ఓట్లు పొంది అధికారం చేజిక్కించుకున్నారన్నారు. రాష్ట్ర అవతరణ అనంతరం జగిన ఎన్నికల్లో దళిత ముఖ్యమంత్రి చేసి రాష్ట్రానికి కాపలా కుక్క లా వుంటానని చెప్పిన కేసీఆర్, ఎన్నికల్లో గెలిచిన అనంతరం ధనిక రాష్ట్రం గా ఏర్పడిన తెలంగాణలో ముఖ్యమంత్రి పదవిని అనుభవిస్తూ కేసీఆర్, ఆయన కుటుంబం, బిఆర్ఎస్ నాయకులు కలిసి రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారు అని ఆరోపించారు. చెన్నూరు నియోజకవర్గం లో వున్న బొగ్గు, ఇసుక మొదలైన సహజ సంపదలను, నిక్షేపాలను దోచుకునే కుట్రలో భాగంగా కేసీఆర్ చెన్నూరు లో స్థానికేతరుడైన బాల్క సుమన్ ను ఎమ్మెల్యే గా చేసి దొరల ఘడిలకు బానిసైన సుమన్ తో చెన్నూర్ లో నిరంకుశత్వ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. పోలీసుల పహారా, సుమన్ అనుచరులతో ఆర్భాటం లేకుండా స్థానిక ఎమ్మెల్యే హోదాలో ప్రజల్లో తిరుగులేని దుస్థితిలో సుమన్ ఉన్నారన్నారు. రాబోయే



ఎన్నికల్లో సుమన్‌ను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పట్టణానికి చెందిన 15వ వార్డు టిబిజికేస్ నాయకులు బందల నర్సింగ్ బృందం, వార్డు సభ్యులుచ, యువత కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాజారమేష్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, మందమర్రి మండల అధ్యక్షులు కడారి జీవన్, చంద్రగిరి ఎల్లన్న, గోపతి బానేష్, కందుల చంద్రయ్య, సీనియర్ నాయకులు నర్సోజి, తిరుపతి, హరినాథ్ ఐ ఎన్ టి యూ సి దేవి భూమయ్య, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కాలేజ్ రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా జై కిషన్ ఓజా



లక్షెట్టిపేట్, అక్టోబర్ 6 (మనం న్యూస్)ః పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కాలేజ్ రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా డాక్టర్ జై కిషన్ ఓజా నియమితులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పదోన్నతులలో భాగంగా పట్టణంలోని ఆదర్శ డిగ్రీ కాలేజ్ లో ఇప్పటి వరకు ప్రిన్సిపాల్ గా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఫిజిక్స్ అధ్యాపకులు డాక్టర్ జై కిషన్ ఓజాను రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా నియమిస్తూ కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజాను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల నిర్వహణ, అభివృద్ధిలో ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా సేవలు మరువలేనివన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... అధ్యాపక, బోధనేతర సిబ్బంది సహకారంతోనే కళాశాలను ఒక ఉన్నత స్థాయికి తీసుకువచ్చినట్లు వివరించారు. విద్యనందించడంలో ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలను మరింత మెరుగైన ఉన్నత స్థానంలో నిలపడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని, అందరూ సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగయ్య, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## గెస్ట్ ఫ్యాకల్టీ నూతన కమిటీ ఎన్నిక

లక్షెట్టిపేట్, అక్టోబర్ 6 (మనం న్యూస్ ): పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో శుక్రవారం గెస్ట్ ఫ్యాకల్టీ నూతన కమిటీని రాష్ట్ర, జిల్లా బాధ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యక్షులుగా పోరెడ్డి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపెల్లి రవీందర్, జాయింట్ సెక్రటరీగా ఐలవేణి సౌమ్య, ట్రెజరర్ గా మునుకుంట్ల అపూర్వ, మీడియా అధికార ప్రతినిధిగా బోనగిరి కుమార్ లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులను స్టేట్ గెస్ట్ ఫ్యాకల్టీ జనరల్ సెక్రటరీ తోట సతీష్, స్టేట్ కమిటీ ట్రెజరర్, జిల్లా గెస్ట్ ఫ్యాకల్టీ ప్రెసిడెంట్ ముడుసు మహేష్, స్టేట్ అడ్వైజర్ కమిటీ మెంబర్ మగ్గిడి భవానిలు అభినందించి, నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ గెస్ట్ ఫ్యాకల్టీకి ప్రతి నెల కాన్సలిడేటెడ్ శాలరీ, ఆటో రెన్యువల్ కొరకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ ఫ్యాకల్టీ అరుణ కుమారి, రాయలింగు, రజిత,స్వప్న, స్వర్ణలత, రమణ, విజయ్, అనిత, మౌనిక, ధరణి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం అల్పాహార పథకంతో విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుంది

### ప్రభుత్వ విప్ బాల్క సుమన్

మందమర్రి, అక్టోబర్ 6 (మనం న్యూస్)ః విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించేలా పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకం అమలు చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. శుక్రవారం మందమర్రిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించిన సుమన్ విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థులలో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించడం, పోషకాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంతో విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందని, డ్రాపవుట్లను తగ్గుతాయన్నారు. జిల్లాలోని 724 పాఠశాలల్లో పథకం అమలు చేయడం జరుతుందని, రాష్ట్రంలోని 27 వేల 147 పాఠశాలల్లో 23 లక్షల విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా పథకాన్ని పకడ్బంధీగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సైతం రొటేషన్ పద్ధతిలో విద్యార్థులతో కలిసి అల్పాహారం చేయాలని, జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో నోడల్ అధికారులను



నియమించి పథకం నిర్వహణపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎ.సి.పి సదయ్య, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, మందమర్రి మున్సిపల్ కమీషనర్ రాజు, తహశిల్దార్ చంద్రశేఖర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి బంధు అమలులో అక్రమాలను నిరసిస్తూ..

# సిపిఐ ఆధ్వర్యంలో నిరాహారదీక్ష



చిగురుమామిడి, అక్టోబర్ 6 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న బిసి బంధు పథకాన్ని అనర్హులకు వర్తింపజేస్తూ, అర్హులైన నిరుపేదల కు అన్యాయం చేస్తున్నారని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పిటీసి సభ్యులు అందె స్వామి, సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ బిసి బంధు అమలులో పారదర్శకత లోపించిందన్నారు. బలహీనవర్గాల నిరుపేదలను పక్కన బెట్టి, అనర్హులకు ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ కార్యకర్తలకు తప్ప నిరుపేద ప్రజలకు న్యాయం జరగ డం లేదన్నారు. గృహలక్ష్మి పథకంతో పాటు బిసి బందు పథకంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ గ్రామ సభల ద్వారా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గృహలక్ష్మి, బీసీ బంధును అర్హులైన వారికి అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిన అశోక్, గూడెం లక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్రకోల రాజయ్య, చాడ శ్రీధర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు ఎలగందుల రాజయ్య, తేరాల సత్యనారాయణ, మహిళా సమైక్య నాయకురాలు గూడెం లక్ష్మి, మండల సహాయ కార్యదర్శి అందే చిన్న స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ



చిగురుమామిడి, అక్టోబర్ 6 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా అందజేస్తోన్న చీరలను ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు ఆడ బిడ్డలందరు కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించిందన్నారు. 2017 నుంచి 2022 వరకు 5.81 కోట్ల చీరలను తెలంగాణ ఆడబిడ్డలకు అందించారన్నారు. ఈ ఏడాది 354 కోట్ల రూపాయల వ్యయంతో చేనేత సంఘాల ఆధ్వర్యంలో 1.02 కోట్ల చీరలను ప్రభుత్వం సిద్ధం చేసిందని ఆమె వివరించారు. దాదాపు 250 డిజైన్లలో ఆకర్షణీయంగా చీరలను ప్రభుత్వం తయారు చేయించి మహిళలకు అందిస్తోన్నట్లు తెలిపారు. నేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యం తో సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాల తదితర ప్రాంతాల్లోని నేతన్నలతో వీటిని తయారు చేయిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్,ఎంపిడివో నర్సయ్య,స్థానిక సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్,వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి,రైతు బంధు సమితి మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, సర్పంచ్‌లు బోయిని శ్రీనివాస్,ముప్పిడి వెంకటనర్సింహా రెడ్డి, సన్నీళ్ల వెంకటేశం, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం




సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 6 (మనం న్యూస్): న్యూస్ క్లిక్ పోర్టల్ కార్యాలయంపై పోలీసుల దాడులను నిరసిస్తూ శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సంద్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ న్యూస్ క్లిక్ పోర్టల్ కార్యాలయంపై అందులో పని చేస్తున్న 47 మంది జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసులు దాడులకు పాల్పడిన తీరు చాలా దురదృష్టకరమన్నారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛా బావ ప్రకటనపై జరుగుతున్న దాడిని ఎస్ఎఫ్ఐ సిరిసిల్ల జిల్లా కమిటీ ఖండిస్తుందన్నారు. బిజెపి పాలనలో ప్రజాస్వామ్య సంస్థలు నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక చర్యలను ఇప్పటికైనా మానుకోవాలని లేని యెడల వచ్చే ఎన్నికలలో బిజెపి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్, జిల్లా నాయకులు సొల్లు సాయి, పెండల ఆదిత్య, అడేపు అభిషేక్, సెల్ల నవీన్ , అరుణ్, రామ్ చరణ్, సాయి చరణ్, బాను, భాస్కర్ పాల్గొన్నారు.



## గ్రామపంచాయితీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్, అక్టోబర్ 6 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయితీ భవనంతో పాటు పలు అభివృద్ధి పనులను మానకొండూర్ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయికి ప్రజలు, పార్టీ శ్రేణులు భారీ ర్యాలీతో బతుకమ్మలు, కోలాటం, డప్పు చప్పుళ్లతో, పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి.రామకృష్ణారావు, సర్పంచ్ మాదాడి భారతి నర్సింహారెడ్డి, బిఆర్ఎస్ ఎల్పీ రాష్ట్ర కార్యదర్శి మాదాడి రమేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఇనుకొండ జితేందర్ రెడ్డి, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, వైస్ ఏంపిపి ఎల్.వీరారెడ్డి, బిఆర్ఎస్ మండలం అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## వాసర హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స



కరీంనగర్ కలెక్టరేట్, అక్టోబర్ 6 (మనం న్యూస్): నగరంలోని వాసర హాస్పిటల్ లో శుక్రవారం అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. రామడుగు మండలం గోపాలరావు పేటకు చెందిన వీరమ్మ (70) మహిళ కడుపులో సుమారు ఐదు కిలోల పైగా ఉన్న గడ్డను ఆస్పత్రి వైద్యులు ఆపరేషన్ చేసి తొలగించారు. ఈ సందర్భంగా ప్రముఖ స్త్రీవైద్య నిపుణురాలు డాక్టర్ జ్యోతి నాగసముద్రం మాట్లాడుతూ సాధారణంగా ఒకటి నుండి రెండు కిలోల వరకు ఉండడమే పెద్ద సమస్యగా ఉంటుందని, అలాంటిది బిపి, షుగర్ తో బాధపడుతున్న పేషెంట్ కు 5 కిలోల గడ్డ ఉండడం అతిపెద్ద సమస్య అన్నారు. ఇలాంటి మహిళకు ఈ పరిస్థితిలో ఆపరేషన్ చేయడం కూడా క్లిష్టతరమైందన్నారు. అయినప్పటికీ అరుదైన ఆపరేషన్ విజయవంతంగా చేయడం జరిగిందని తెలిపారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన సుడా చైర్మన్



మానకొండూర్, అక్టోబర్ 6 (మనం న్యూస్): మండలం సదాశివపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి హామీ నిధులతో చేపట్టనున్న సి సి రోడ్డు, సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులను సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, ఎంపిపి ముద్దసాని సులోచన శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ ఆకుల పద్మ ప్రకాష్, మానకొండూర్ సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కమటం సంపత్, మానకొండూర్ రైతు సమితి అధ్యక్షులు నామాల శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ కొమ్ముల కరుణాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సంపత్ రెడ్డి, సింగిరెడ్డి ఆనంత రెడ్డి, రామిడి చుక్కయ్య, ఆకుల ఉదయ్, పతెం మహేందర్, సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి, బోడ నర్సింహారెడ్డి, అట్టేపల్లి శ్రీనివాస్, మాచర్ల భాస్కర్, శక్ మీర్, గాలిపెల్లి పోచయ్య చిలుక నరేందర్, చిలుక శేఖర్, గుర్రం కిరణ్ గౌడ్, దండుబోయిన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బైండో గంజాయి సేవిస్తు పట్టుబడిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు

### -రామగిరి ఎస్ఐ

రామగిరి,అక్టోబర్ 06,మనం న్యూస్ : రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల పన్నూరు గ్రామంలో గడ్డం సాయికుమార్,జక్కుల రాజేందర్,కంది రఘుపతి,మానుపాటి రాజేష్,ఉండంటి రాజ్‌కుమార్ అను ఐదుగురు వ్యక్తులు శుక్రవారం గంజాయి సేవిస్తూ పట్టుబడ్డారు.వీరందరిని తనిఖీచేయగా అందరి దగ్గర మొత్తం 100 గ్రాములు దొరికినదని తెలిపారు. వెంటనే వారిపై కేసు నమోదు చేయడం జరిగినది. ఎవరైనా గంజాయి అమ్మడం కానీ త్రాగడం కానీ అనే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రామగిరి ఎస్ఐ కటిక రవిప్రసాద్ తెలిపారు.

# కరీంనగర్ లో అట్టహాసంగా ప్రారంభమైన ఘర్ ఘర్ నేతాజీ, హర్ ఘర్ కో నేతాజీ

### నగరంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

కరీంనగర్, అక్టోబర్ 6 (మనం న్యూస్): ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కరీంనగర్ నియోజకవర్గ అభ్యర్థి అంబటి జోజిరెడ్డి ఆధ్వర్యంలో హర్ ఘర్ కో నేతాజీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముందుగా కరీంనగర్ నగరంలోని సుభాష్ నగర్‌లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పెద్ద ఎత్తున సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుండి తెలంగాణ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో దాదాపు 1500 మంది మహిళలు పురుషులు, యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏఐఎఫ్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి హాజరై ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికి వెళ్ళి వివరిస్తామని సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం ప్రజలందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థి అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఫలాలు అందరికీ అందడం లేదని కొద్దిమందికే పరిమితం అవుతున్నాయన్నారు. దేశం కోసం ఆనాడు ప్రాణ అర్పణలు చేస్తే, నేటి పాలకులు దేశాన్ని లూటీ చేస్తూ అమ్ముకు తింటున్నారన్నారు. దేశంలో 120 లక్షల కోట్లు అప్పు చేసి నేటి బిజెపి ప్రభుత్వం అచ్చేదిన్ అంటుందని ఎద్దేవా చేశారు. కార్పొరేట్ శక్తులకు బహుళ జాతి సంస్థ లకు దేశ సంపదను అమ్ముతూ ప్రపంచ దేశాల ముందు దేశ పరువు ప్రతిష్ట లను దిగజార్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పబ్బం గడుపుతుందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలన చేస్తుందని, నీళ్లు నిధులు నియామకాలు కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం దొరల చేతుల్లో బంధీ అయిపోయిందన్నారు. బంది అయిన తెలంగాణను, ప్రజలను కాపాడు




కోవడం కోసం యువత నడుం కట్టాలన్నారు. విద్య, ఉద్యోగ అవకాశాలు లేక యువత నిర్వీర్యమైపోతుందన్నారు. బంగారు తెలంగాణలో మద్యం గల్లి గల్లి కి ఏరులై పారుతుందని ప్రజల బతుకు లను చిద్రం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల కోట్లు అప్పుచేసి ప్రజల నెత్తిన మోయలేని బారాలు మోపుతూ బంగారు తెలంగాణ అయిందంటూ ఊక దంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని, బతుకు తెలంగాణ కోసం సమస్త వర్గాలు ఏకతాటిపైకి రావాలని పిలుపు నిచ్చారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికలు కరీంనగర్ నుండి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి తేజ్‌దీప్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బండారి శేఖర్, రాష్ట్ర కమిటి సభ్యులు గవ్వ వంశీధర్ రెడ్డి, చొప్పదండి అసెంబ్లీ అభ్యర్థి ముత్యాల విజయ్ కుమార్, పెద్దెల్లి శేఖర్ జిల్లా కమిటి సభ్యులు పులమాటి సంతోష్, అతికం రాజశేఖర్ గౌడ్, బెక్కంటి రమేష్, గొల్లపల్లి ప్రశాంత్, బద్రి నేత తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిన

### - పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌కు ధన్యవాదాలు

### - మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నాగినేని జగదీశ్వర్‌రావు



ముత్తారం,అక్టోబర్ 06, మనం న్యూస్ : ముత్తారం మండలంలోని గ్రామాలకు సీసీ రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలను చూసి మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నాగినేని జగదీశ్వరరావు పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు తెలపగా స్పందించిన మంత్రి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సహకారంతో ముత్తారం మండలానికి 50 లక్షల నిధులు మంజూరైనట్లు శుక్రవారం విలేకరుల సమావేశంలో జగదీశ్వర్‌రావు తెలిపారు. నిధులు మంజూరైన గ్రామాలు ముత్తారం 10 లక్షలు అడవిశ్రీరాంపూర్ 5 లక్షలు ఓడేడు 5 లక్షలు కేశనపల్లి 5 లక్షలు దడియాపూర్ 5 లక్షలు హరిపురం 5 లక్షలు పోతారం 5 లక్షలు లక్కారం 5 లక్షలు సీతంపేట 5 లక్షలు రూపాయల నిధులు మంజూరైనట్లు తెలిపారు. నిధులు మంజూరుకి సహకరించిన మంత్రి దయాకర్‌రావుకు పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నిధులు మంజూరుకు తన వంతు సహకారం చేసిన నాగినేని జగదీశ్వరరావుకు మండలంలోని పలు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## యువకులకు క్రీడా సామాగ్రి పంపిణీ



తాండూర్, అక్టోబర్ 6 (మనం న్యూస్): తాండూరు మండలం కిష్టంపేట గ్రామ యువకులకు గ్రామ సర్పంచ్ పద్మ రమేష్ చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన క్రీడా సామాగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించి మండలానికి, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఆటలు ఆడటం వల్ల శారీరక ధృడత్వం కలిగి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బాబురావు, సిబ్బంది, యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సుడా చైర్మన్



మానకొండూరు, అక్టోబర్ 6 (మనం న్యూస్): ఇటీవల మృతి చెందిన మానకొండూర్ మండలం కొండపల్కల గ్రామానికి చెందిన కొండ పల్కల లింగయ్య కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు ఆడప శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సభ్యులు జనగాం శంకర్, బిఆర్ఎస్ నాయకులు బొల్లం శ్రీనివాస్, సాధినేని సుధాకర్, నల్లగొండ తిరుపతిగౌడ్, దాసరి రాజు, శ్రీనివాస్, బండి సంపత్, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో కాల్ పాటించని అధికారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

### - మహిళా సర్పంచ్ అని చిన్న చూపు చూస్తున్నారు

### - ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ




ముత్తారం,అక్టోబర్ 06,మనం న్యూస్ : మహిళా సాధికారత మాటల్లోనే గాని చేతల్లో లేదని అందుకు విరుద్ధంగా ముత్తారం ఎంపీడీవో కలికోట శ్రీనివాస్ మండలంలో ప్రోటోకాల్ పాటించకుండా సర్పంచులను అవమానిస్తున్నాడని దీంతో ఎంపీడీవో పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడుతూ బతుకమ్మ చీరల పంపిణీ లో భాగంగా మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయాల్సి ఉండగా ఎంపీడీవో శ్రీనివాస్ ప్రోటోకాల్ పాటించకుండా మహిళా సర్పంచ్ నైన తనకు సమాచారం ఇవ్వకుండ అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నేతలకు తొత్తులుగా వ్యవహరించే అధికారి ఎంపీడీవో పై కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రెస్ మీట్‌లో తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీలు మాట్లాడుతూ మహిళా సర్పంచ్ అయిన తూటి రజితను ఎంపీడీవో ప్రోటోకాల్ పాటించకుండా సమాచారం ఇవ్వకపోవడం హేయమైన చర్య అని అన్నారు. అధికార పార్టీలకు తొత్తులుగా వ్యవహరిస్తున్న ఎంపీడీవోపై కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బక్కతట్ల కుమార్‌యాదవ్,గాదం శ్రీనివాస్,గుడి రాములు,బుచ్చం రావు,అనుము గోపి,పీక శంకర్,దాసరి చంద్రమౌళిగౌడ్,తీగల సత్యనారాయణరావు, సమ్మయ్య,రత్నాకర్,రవి,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## యశోదా ఆసుపత్రిలో అరుదైన చికిత్స

### ఎన్యూరిజం క్లిప్పింగ్ ద్వారా

### దెబ్బతిన్న మెదడు రక్త నాళాల పునరుద్ధరణ

కరీంనగర్, అక్టోబర్ 6 (మనం న్యూస్): మెదడులో రక్త నాళములు దెబ్బతిని దాదాపుగా స్పృహలేని స్థితిలో ఉన్న మహిళకు సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో అరుదైన చికిత్స అందించారు. వివరాల్లోకి వెళితే కరీంనగర్ కు చెందిన విజయ (55)కు అత్యాధునిక టెక్నాలజి ద్వారా శస్త్ర చికిత్స నిర్వహించి పునర్జీవనం అందించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సీనియర్ న్యూరోసర్జన్ల వైద్య బృందం కె.యస్. కిరణ్, బి.జె. రాజేష్, విశ్వనాథ్‌లు మీడియా సమావేశంలో శస్త్రచికిత్స వివరాలు వెల్లడించారు. మెదడులో రక్త నాళాలు దెబ్బతినడంతో విజయ స్పృహ లేకుండా ఉన్న పరిస్థితి లో సికింద్రాబాద్ లోని యశోదా ఆసుపత్రికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆ సమయంలో వైద్యుల సూచన మేరకు సిటి యాంజియె స్కాన్ నిర్వహించగా ఆమె మెదడులో యంసిఏ అన్యూరిజం(రక్తనాళ సమస్య)తో




బాధపడుతున్నట్లు తేలింది. ఆమెకు అత్యాధు నిక ఇంట్రా ఆపరేటివ్ నెర్వ్ మానిటరింగ్ అనే టెక్నాలజి సహాయంతో మెదడు లోపలికి చొచ్చుకుపోయి శస్త్ర చికిత్స నిర్వహించినట్లు వారు వివరించారు. దీంతో రక్త సరఫరా దాదాపుగా పూర్వస్థితికి వచ్చి ఆమె కోలుకున్నారని పేర్కొన్నారు. తమ ఆస్పత్రిలో మెదడుకు సంబంధించిన అన్ని రకాల శస్త్ర చికిత్సలు తక్కువ ఖర్చుకే అందిస్తున్నామని ఇంకా వైద్య శాస్త్రంలో ఆరోగ్య సంరక్షణ శ్రేష్టతకు, రోగుల సంక్షేమానికి తిరుగులేని నిబద్ధతకు మారుపేరుగా నిలుస్తున్నామని తెలిపారు. అరుదైన వైద్యం అందించి కాపాడిన యశోద ఆసుపత్రి వైద్యులకు విజయ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ వైద్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాం

**: మంత్రి హరీష్ రావు**

**- దర్పల్లిలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన**

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 6 (మనం న్యూస్): పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో 33 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనానికి హరీశ్ రావు శంకుస్థాపన చేశారు. చిమన్పల్లిలో నిర్మించతలపెట్టిన పిహెచ్‌సి భవనానికి భూమిపూజ చేశారు. హెలికాప్టర్ ద్వారా దర్పల్లి కి చేరుకున్న మంత్రి హరీష్‌రావుకు హెలిప్యాడ్ వద్ద జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, జహీరాబాద్ ఎంపి బిబి.పాటిల్, ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్ గుప్తా, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ సత్యనారాయణ తదితరులు ఘన స్వాగతం పలుకగా, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బహిరంగ సభ వేదికను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో హరీష్ రావు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ ఆసుపత్రులను మందుల కొరత వైద్యుల కొరత వెంటాడేదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు బలోపేతమై ప్రజలకు భరోసా లభించిందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో కొత్తగా నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులతో పాటు ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. నియోజకవర్గ కేంద్రాలకు, అన్ని మండలాల్లో వంద పడకల ఆసుపత్రులను నెలకొల్పుతున్నామని, ఫలితంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్య 30 నుండి 70 శాతానికి పెరిగిందన్నారు. ఇందులో భాగంగానే ధర్పల్లిలో 33 కోట్లతో నూతనంగా వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేశామని, ఏడాది కాలం లోపు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఇదే ఆసుపత్రిలో మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని కూడా కొనసాగిస్తామని మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. తల్లీ, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నామని, బిడ్డ జన్మించాక కెసిఆర్ కిట్ ఇస్తున్నామని, నయాపైసా ఖర్చు లేకుండా ఇంటి వరకు ప్రత్యేక వాహనాల్లో బాలింతలను పంపించడం జరుగుతోందన్నారు. సర్కారీ దవాఖానాల బలోపేతంతో పలు ప్రైవేట్ ఆసుపత్రులు మూతపడే పరిస్థితి నెలకొందన్నారు. ఒకవైపు వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేస్తూనే, పేదలకు కూడా వైద్య విద్య అందుబాటులోకి తెచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్తగా 35 మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేశారని తెలిపారు. ఫలితంగా పది వేల వైద్య విద్య సీట్లు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. ఆటో రిక్షా కార్మికులు, హమాలీల పిల్లలు కూడా వైద్య విద్యను అభ్యసిస్తుండలం తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఆరోగ్యలక్ష్మి, అమ్మఒడి వాహనాలు వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, గృహలక్ష్మి పథకంలోనూ మహిళలకే మంజూరీలు ఇస్తోందని మంత్రి హరీష్ రావు తెలిపారు. దేశవ్యాప్తంగా మరెక్కడ లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల వారి కోసం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని, బీడీ కార్మికులకు పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణాత్మకంగా అమలు చేస్తున్నామని అన్నారు. మిషన్ భగీరథతో ప్రతి పల్లెలో తాగునీటి గోస దూరమైందని, కళ్యాణ లక్ష్మి ద్వారా 12 లక్షల 70 వేల మందికి ఇప్పటివరకు 11 వేల కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ఆసరా పెన్షన్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ల కోసం రెసిడెన్షియల్ కళాశాలలు, రైతుబంధు, రైతు బీమా, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్, తండాలకు జీపీ హోదా కల్పించడం, పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేయడం, సాగు రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తూ రైతులు పండించిన పంటను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయడం వంటి అనేక కార్యక్రమాలు తెలంగాణ ప్రభుత్వ సుపరిపాలనకు అద్దం పడుతున్నాయని అన్నారు. తలసరి ఆదాయం,



విద్యుత్ వినియోగం, ఐటి ఉద్యోగాల కల్పన, వైద్యరంగం, ధాన్యం ఉత్పత్తి వంటి అనేక అంశాల్లో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా మారిందని హర్షం వెలిబుచ్చారు. ప్రజలు వాస్తవాలను గుర్తించి అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా దూసుకెళ్తోందన్నారు.



తెలంగాణ ఉద్యమం తరహాలో కొనసాగిన మిషన్ కాకతీయ కార్యక్రమం ఫలితంగా ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా చెరువులన్నీ నిండుగా నీటితో కళకళలాడుతున్నాయన్నారు. ప్రభుత్వ వైద్యం ఎంతో మెరుగుపడి సామాన్య ప్రజలకు కూడా ఉచితంగా అధునాతన సేవలందుతున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ జనరంజక పాలనలో ఇంటింటికి, ప్రతి గడపకు సంక్షేమాభివృద్ధి పథకాలు చేరాయన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న తమ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలుస్తూ, మరింత అభివృద్ధి కోసం బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డె ఓబన్న వర్ధంతి



భీంగల్, అక్టోబర్ 6 (మనం న్యూస్): స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న వర్ధంతి కార్యక్రమాన్ని వడ్డెర కులస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర హక్కుల పోరాట సమితి సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు సూర సురేష్, నాయకులు చంద్రం, భాస్కర్, అంజయ్య, రాజు, నరేష్, పులి, కుమార్, రాములు,గణేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో మేము పోటీ చేయం

మంచిర్యాల, అక్టోబర్ 6 (మనం న్యూస్ ): సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తాము పోటీ చేయడం లేదని, ఆపరేటర్ సోదరులు మంచి సంఘాన్ని గుర్తించి ఓటు వేయాలని సింగరేణి ఓపెన్ కాస్ట్ ఆల్ ఇపి ఆపరేటర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొందరు స్వార్ధ బుద్ధితో ఓట్లను చీల్చే ఏర్పాట్లు చేస్తున్నారని, ఆపరేటర్లలో అనైక్యతను సృష్టిస్తూ వారి స్వలాభాలు, స్వప్రయోజనాల కోసం ఎత్తుగడలు వేస్తున్నారని చెప్పారు. ఆపరేటర్ల పేరు చెప్పుకొని సింగరేణి ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసి వారి ఉనికిని కాపాడుకోవడం కోసం ఇది ఆపరేటర్ల మనోభావాలను, ఐక్యతను దెబ్బతీస్తోందన్నారు. ఆపరేటర్ల సమస్యలన్నీ కూడా కోల్ ఇండియాతో ముడిపడి ఉన్నాయని అన్నారు. కొందరు అవకాశవాదులు ఆపరేటర్స్ ఐక్యతను వాడుకొని ఇతర జాతీయ సంఘాలలో అభాసుపాలు చేస్తున్నారని ఆరోపించారు.

## ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభించిన జడ్పీ చైర్ పర్సన్



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 6 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి,రాష్ట్ర పవర్ లూమ్, టెక్స్ టైల్ కార్పోరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్ , గ్రంధాలయ సంస్థ చైర్మన్ అకునూరి శంకరయ్య , సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మంచె శ్రీనివాస్, కమిషనర్ ఆయాజ్, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం , స్థానిక కౌన్సిలర్ రెడ్యా నాయక్ లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం వడ్డించి, వారితో కలిసి తిన్నారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో ప్రభుత్వ బడులు అరకొర వసతుల తో ఉండేవని, కనీస మౌలిక సదుపాయాలు ఉండేవికావన్నారు. స్వరాష్ట్రంలో ప్రభుత్వ బడుల దశ, దిశ మారిందన్నారు. సిఎం కేసిఆర్ ప్రత్యేక చొరవతో తెలంగాణలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన బోధన, మౌలిక వసతులపరంగా బలోపేతం అయ్యాయని తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన తో అనేక మంది తిరిగి ప్రభుత్వ బడి బాట పట్టారన్నారు. విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలన్నారు. తెలంగాణలో సిఎం కేసిఆర్ నాయకత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ... రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలుపుతున్నారని తెలిపారు. కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గం లోని ఒక్కో ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం వల్ల విద్యార్థుల్లో పోషకాహార లోపం లేకుండా చూడడం, హాజరు పెంపు , సంతులిత పోషకాహారం విద్యార్థులకు అందుతుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లమాధ్యంలో నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంతో పాఠశాలల్లో మౌలిక వసతులు పెంచేందుకు ప్రభుత్వం కృషి



చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనేక పాఠశాలలో డైనింగ్ హాల్ ల నిర్మాణం కూడా చేసుకున్నామని తెలిపారు. త్వరలోనే ఈ పథకం జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం వర్తింపజేయనుందని తెలిపారు. రాష్ట్ర పవర్ లూమ్, టెక్స్ టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి సిఎం కేసీఆర్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రపంచ దేశాల విద్యార్థులతో పోటీపడేలా ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్ల బోధనను అందజేస్తుందన్నారు.అలాగే పిల్లలను ఆరోగ్యంగా ఉంచేందుకు సీఎం అల్పాహార పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిం దన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యాభివృద్ధి కార్యక్రమాలను సద్విని యో గం చేసుకుంటూ తెలంగాణ కీర్తి పతాకను విద్యార్థులు ప్రపంచవ్యాప్తం చేయాలని ఆయన కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ మాట్లాడుతూ కెసిఆర్ మంచి ఆలోచనతో చేపట్టిన కార్యక్రమం ముఖ్యమంత్రి అల్పాహార పథకం అన్నారు. తాము చిన్నగా ఉన్నప్పుడు ప్రతిరోజు మధ్యాహ్నం పాఠశాలలో దొడ్డు రవ్వ పెట్టేవారని, ఇప్పుడు సిఎం కేసిఆర్ విద్యార్థులకు రుచికరమైన అల్పాహారం అందిస్తున్నారని తెలిపారు. ఖాళీ కడుపుతో పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులకు ఇది ఉపయోగకరంగా ఉంటుందన్నారు . స్వరాష్ట్రం తెలంగాణలో విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

మనం
నిజామాబాద్
కామారెడ్డి

# సిఎం అల్పాహార పథకాన్ని ప్రారంభించిన మంత్రి వేముల



వేల్పూరు, అక్టోబర్ 6 (మనం న్యూస్)ః మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో సిఎం అల్పాహార పథకాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ వడ్డించిన ఆయన, వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. అనంతరం ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కేసిఆర్ మదిలోంచి పుట్టిన మరో మానవీయ కోణ పథకమే 'సీఎం బ్రేక్ ఫాస్ట్' అన్నారు. కెసిఆర్ జనరంజక పాలనలో భాగంగా ఎన్నో మానవీయ కోణంలో పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. పుట్టిన బిడ్డకు కేసిఆర్ కిట్, తర్వాత అంగన్ వాడి లో ఎగ్స్, తర్వాత గురుకుల పాఠశాలలో మంచి విద్యా, సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. ఒకప్పుడు 200 రెసిడెన్షియల్ పాఠశాలలుంటే కేసిఆర్ వెయ్యికి పైగా రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పారన్నారు. పేదవారు కూడా ప్రపంచంతో పోటీ పడేలా మంచి విద్యను అభ్యసించాలని కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఇంగ్లీష్ మీడియంలో బోధన ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల పౌష్టిక ఆహారం అందించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. అట్లాగే మెరుగైన విద్య కోసం మన ఊరు మన బడి ద్వారా పాఠశాలలు బాగుచేస్కుని డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేశామన్నారు. మధ్యాహ్న భోజన పథకం లాగే విద్యార్థులకు మంచి పోషకాహారం కోసం సీఎం బ్రేక్ ఫాస్ట్ ఏర్పాటు చేశారని ఇందుకోసం ప్రభుత్వం 500 కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు. రోజుకు ఒక్క వెరైటీ ఇడ్లీ, పూరి, కిచిడి మెనూ ప్రకారం 27వేల147 పాఠశాలలోని 23 లక్షల మంది విద్యార్థులకు రోజు అందించనున్నట్లు తెలిపారు. పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ చాల కేర్ తీసుకొని పెట్టాలనీ,పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబర్చాలని, శుచి శుభ్రత తప్పనిసరిగా పాటించాలనీ పాఠశాల ఉపాధ్యాయులకు, నిర్వహులకు సూచించారు.పిల్లలు అందరు డాక్టర్లు,ఇంజనీర్లు,లాయర్లు,సైంటిస్టులు కావాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశీర్వదించారు. తాను కూడా ఇదే స్కూల్లో విద్యను అభ్యసించానని, సీఎం కేసిఆర్ దయతో మంత్రి హోదాలో ఇక్కడే 'సీఎం బ్రేక్ ఫాస్ట్' కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. వేల్పూర్ స్కూల్లో 640 మంది విద్యార్థులకు,జిల్లా వ్యాప్తంగా 1.46 లక్షల మందివిద్యార్థిని,విద్యార్థులకు 'సీఎం బ్రేక్ ఫాస్ట్' అందనుందని అన్నారు.రెడ్ క్రాస్ అధ్వర్యంలో విద్యార్థినులకు శానిటరీ నాప్కిన్స్ అందజేశారు. డోంట్ బి షై బెటా అంటూ మంత్రి వారిలో ఉత్సాహాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వినోద్,జిల్లా విద్యాధికారి,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

### : ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

### - ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభం



ఆర్మూర్, అక్టోబర్ 6 (మనం న్యూస్)ః పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు చూపుతో ఆలోచించి సిఎం అల్పాహార పథకం ప్రవేశపెట్టిందని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. స్థానిక రాంమందిర్ పాఠశాలలో శుక్రవారం ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా, చురుకుగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే సర్కార్ బడుల్లో పౌష్టికాహారం అందించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పించారని పేర్కొన్నారు. ఈ అల్పాహార పథకం వల్ల ప్రతీ ఇంట్లో తల్లులకు ఉదయం శ్రమ తప్పుతుందన్నారు. దేశంలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక వ్యక్తి కాదు మహాశక్తి అని, ఆయన రూపొందించే ప్రతీపథకంలో మానవీయ కోణం ఉంటుందని కొనియాడారు. మానవీయ కోణంలో ఆలోచించి సీఎం ఈ గొప్ప అల్పాహారం కార్యక్రమం ప్రారంబించారన్నారు. ఈ పథకం ద్వారా 20 లక్షల మంది విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. దసరా తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా బ్రేక్ ఫాస్ట్ పథకం అమలవుతుంది అని జీవన్‌రెడ్డి చెప్పారు. రోజు వారీగా ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే పాఠశాలల్లో పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ పెట్టాలని ఆయన సూచించారు. ఎవరైనా సొంత పెత్తనాలు చేసినా, అల్పాహారంలో నాణ్యత లోపించినా సహించేదిలేదని జీవన్ రెడ్డి హెచ్చరించారు.



## సిఎం అల్పాహార పథకం ప్రారంభం

నిజామాబాద్, అక్టోబర్ 6 (మనం న్యూస్)ః సర్కారు బడుల్లో చదువుకుంటున్న చిన్నారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని శుక్రవారం జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావుతో కలిసి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అర్బన్ శాసన సభ్యులు బిగాల గణేష్ గుప్తా అట్టహాసంగా ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ లైన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులతో కలిసి సహపంక్తిలో కూర్చుని అల్పాహారం తిన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల పని దినాల్లో ప్రతి రోజు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన బ్రేక్ ఫాస్ట్ అందించాలని, శుచి శుభ్రత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. చిన్నారులను ఎమ్మెల్యే, కలెక్టర్ ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రతి రోజు క్రమం తప్పకుండా బడికి వస్తూ చక్కగా చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో తొలి విడతగా సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలులోకి తేవడం జరిగిందని తెలిపారు. ఈ పథకం ద్వారా 1250 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. వారంలో ఆరు రోజుల పాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. రుచికరమైన, నాణ్యతతో కూడిన, పోషక విలువలు కలిగిన బ్రేక్ఫాస్ట్ విద్యార్థులకు అందించేలా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, జిల్లా విద్యా శాఖ అధికారి దుర్గాప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి వేముల



బాల్కొండ, అక్టోబర్ 6 (మనం న్యూస్)ః నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అగ్నిమాపక కేంద్రాన్ని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హోంశాఖ మంత్రి మహమూద్ అలీ వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రమాదాలు సంభవిస్తే వెంటనే స్పందించి నష్టాన్ని నివారించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. సిఎం కెసిఆర్ సహకారంతో బాల్కొండ నియోజకవర్గంలో అద్వితీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే 20 సబ్ స్టేషన్లు, వెయ్యి కోట్లతో రోడ్లు, బ్రిడ్జిలు, గోదాములు రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా నిర్మించుకున్నామన్నారు. ప్రజలు ఆలోచన చేయాలని కేసిఆర్ ను, తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ సేఫ్టీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ ధ్యేయం

### : ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా



నిజామాబాద్ అక్టోబర్ 6 (మనం న్యూస్)ః ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా తెలిపారు. శుక్రవారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవనంలో గృహ లక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకంతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక పాలనలో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా మారిందన్నారు. రాష్ట్ర ప్రగతిలో అగ్ర భాగానా నిజామాబాద్ నగరం ఉందన్నారు. సుందరమైనా నగరంగా నిజామాబాద్‌ను తీర్చి దిద్దడం జరిగిందన్నారు. ప్రతి వీధిలో రోడ్లు డ్రైనేజిలు ఆధునిక సదుపాయాలతో వైకుంఠధామాలు నిర్మాణం, ప్రజలు ఆహ్లాదకరమైన సేద దీరడానికి మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. వృద్ధులు, వికాలాంగులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు పింఛన్లు అందిస్తూ వారికి భరోసా కల్పిస్తుందన్నారు. బంగారు భవిత కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి లక్షా 20 వేల రూపాయలు ఖర్చు చేస్తూ ఉచితంగా కార్పొరేట్ విద్యను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.. నిజామాబాద్ నగరం లో అద్భుతం గా మినీ ట్యాంక్ బండ్ ని నిర్మించామని తెలిపారు.ఈ కార్యక్రమం లో నగర మేయర్ దండు నీతు కిరణ్, డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్, కార్పొరేటర్లు భైఖాన్, సుధా మధు,మల్లేష్ యాదవ్, బబ్లు ఖాన్, వెల్డింగ్ నారాయణ, షకీల్, బిఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.